

## తళుకులా రాలి.. మెరుపులా జారి..

చినుకు పడితే తరువు చివురు తొడుగుతుంది. చెరువు మత్తడి దుంకుతుంది. అదే వానముల్లు గిరి వీణను మీటితే.. మేఘ మల్హర రాగం జనిస్తుంది. చిటారు శిఖరాన పుట్టే జలధార.. పచ్చకోక చుట్టుకున్న కొండవాలును అణువణువూ తడుముతూ అందమైన జలపాతమై హర్షిస్తుంది. మహారాష్ట్రలోని థానె నుంచి అహ్మద్‌నగర్ వెళ్లే ఒంపుసొంపుల దారి మాల్‌శెజ్ ఘాట్ దగ్గర ప్రకృతికే ఈర్ష్య కలిగేంతలా.. వింతగా కనువిందు చేస్తుంది.